క్లుప్తంగా

కరాటే పోటీలు


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలో ఝాన్సీ లక్ష్మీబాయి ఉచిత కరాటే శిక్షణ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్ట్ పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తేజసింగ్, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, శిక్షకురాలు మృణాళిని, మాస్టర్లు అమ్ముల భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ


రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఏఈఓ గణేశ్

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడలో లక్ష్మీనర్సింహ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆదివారం క్లస్టర్ ఏఈవో గణేశ్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా విత్తనాలు, ఎరువుల వివరాలు పరిశీలించి రిజిస్టర్‌లో పరిశీలించారు. రైతుపేరు, తండ్రి పేరు, ఫోన్ నంబర్, లాట్ నంబర్, ఇన్వాయిస్ నంబర్, బ్యాగులు, కంపెనీ వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పద్మశాలీ సంఘం కార్యవర్గం

తానూరు: మండల కేంద్రంలోని మార్కండేయస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం పద్మశాలీ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడిగా బండేవార్ ధర్మన్న, ఉపాధ్యక్షుడిగా శ్రీమలవార్ నరేశ్, క్యాషియర్‌గా అవదుత్‌వార్ సాయి, కోశాధికారిగా ఇడ్డి శంకర్ సలహాదారులుగా జిందంవార్ నర్సింలు, అవదుత్‌వార్ సాయినాథ్, కటకం నర్సయ్య, బండేవార్ శ్యామ్, సభ్యులుగా రాజు, నగేశ్, సుధాకర్, గణేశ్, శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తానూరులో వర్షం


తానూరులో కురుస్తున్న వర్షం

తానూరు: మండలంలోని ఉమ్రి(కే), బోరిగాం, బోల్సా, హిప్నెల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో భారీ వర్షం కురిసింది. తొలకరి వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గోండు భాషను రాజ్యాంగంలో చేర్చాలి


మాట్లాడుతున్న ఆత్రం రాజేశ్వర్

కడెం: గోండు భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో మాట్లాడారు. గోండులకు ప్రత్యేక ప్రాంతీయ తెగ కోడ్ కేటాయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం భీంరావు, లక్ష్మణ్, గెడం శ్రీనివాస్ తదితరులున్నారు.

పశువుల పండుగ

లక్ష్మణచాంద: మండలంలోని న్యూకంజర్‌లో ఆదివారం వీడీసీ ఆధ్వర్యంలో పశువుల పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ దేవతల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఏటా వానాకాలం సాగుకు ముందు పశువులకు వ్యాధులు సోకకుండా పండుగను గ్రామస్తులు నిర్వహిస్తారు. ఈసందర్భంగా పోతరాజుల విన్యాసాలు ఆకర్షణగా నిలిచాయి.

పెద్దమ్మతల్లికి బోనాలు


బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని పీచర గ్రామంలో ఆదివారం పెద్దమ్మతల్లికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ముందుగా అమ్మవారి ప్రతిమకు గోదావరి జలాలతో అభిషేకం చేశారు. గ్రామస్తులు బోనాలతో అమ్మవారి ఆలయానికి వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.


లక్ష్మణచాందలో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అడ్వాల పద్మ


తానూరు ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో మోహన్‌సింగ్


సారంగాపూర్‌లో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీదేవి, నాయకులు


ముధోల్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వేడుకల్లో అధికారులు, నాయకులు


కుభీర్: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మి

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు


సోన్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, నాయకులు

జిల్లావ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీలు, గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయజెండా ఆవిష్కరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకొని నివాళులర్పించారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

- నిర్మల్‌లో బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, గాంధీ పార్క్, మినీ ట్యాంక్‌బండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు నివాసంలో నిర్వహించిన వేడుకల్లో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం, జిల్లా ప్రసూతి ఆస్పత్రిలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించి జాతీయజెండా ఆవిష్కరించారు.
- భైంసా ప్రాంతీయ ఆస్పత్రిలో ఎమ్మెల్యే పి.రామారావుపటేల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్‌తో కలిసి జాతీయజెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.మోహన్‌రావుపటేల్ ఆధ్వర్యంలో దారాబ్జి ఫ్యాక్టరీలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కోర్టు ఆవరణలో జడ్జి డి.దేవేంద్రబాబు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్, సీఐ డి.రాజారెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో సీహెచ్.కోమల్‌రెడ్డి జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ కార్యాలయంలో సిందే ఆనంద్‌రావు, శంకర్ చంద్రే ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.
- ఖానాపూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరాజ్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చిన్నం సత్యం, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సైదారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మోహిద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్, బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు రాజగంగన్న జాతీయజెండా ఎగురవేశారు. బీజేపీ ఆధ్వర్యంలో జగన్నాథ్‌రావు చౌరస్తాలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోశ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ పాల్గొన్నారు.
- కుభీర్ మండలవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండా ఎగురవేశారు. కుభీర్ గ్రామపంచాయతీలో ఈవో విజయ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.సోము, మార్కెట్‌లో కార్యదర్శి గంగాధర్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అనిల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూము లక్ష్మి జెండా ఎగురవేసి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. వైస్‌ఎంపీపీ మోహినొద్దీన్, ఎంపీటీసీ పోసానిబాయి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో విరానొద్దీన్, ఉద్యమకారుడు పీరాజి తదితరులు ఉన్నారు.
- సోన్ మండలవ్యాప్తంగా గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎంపీపీ బర్ల మానసరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఉద్యమంలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. ఎంపీడీవో సురేశ్, ఏపీఓ మంజుల, వైస్‌ఎంపీపీ అంకుల్ నాగయ్య, హరీశ్‌రెడ్డి, శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేశ్వర్ పాల్గొన్నారు.
- తానూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మోహన్‌సింగ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లింగంమూర్తి, ప్రెస్‌క్లబ్‌లో రాందాస్, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జలంసింగ్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ నారాయణ్‌రావ్ పటేల్, జెడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాయిబాబు జాతీయజెండా ఆవిష్కరించారు.
- లోకేశ్వరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మోతీరాం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లలిత, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి తేజస్విని, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో గణేశ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం మల్లేశ్ జాతీయజెండా ఎగురవేశారు. ఎంపీడీవో సోలమాన్‌రాజ్, డీటీ రవీందర్ ఉన్నారు.
- కడెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అలెగ్జాండర్, మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండలాధ్యక్షుడుడు మల్లేశ్, బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ జాతీయజెండా ఎగురువేశారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ పాల్గొన్నారు. ఎంపీడీవో సుజాత, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. కడెం మండలం కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగలో గ్రామ ప్రత్యేకాధికారి, డీఆర్డీవో విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు.
- లక్ష్మణచాంద ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అడ్వాల పద్మ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జానకి.. గ్రామాల్లో అధికారులు జాతీయజెండా ఆవిష్కరించారు. ఎంపీపీ అడ్వాల పద్మ, జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో నసీరుద్దీన్, అడ్వాల రమేశ్, సురేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.
- దస్తురాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సింగరి కిషన్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై దివాకర్, దస్తురాబాద్ పంచాయతీలో ఎంపీడీవో రమేష్ జాతీయజెండా ఆవిష్కరించారు. వైస్‌ఎంపీపీ రాజునాయక్, డిప్యూటీ తహసీల్దార్ యాదవరావ్, ఆర్‌ఐ గంగన్న పాల్గొన్నారు.


కడెంలో నిర్వహించిన దశాబ్ది వేడుకల్లో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, నాయకులు


భైంసా ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్


లోకేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ లలిత, నాయకులు


మామడలో..


కడెం: కొత్తమద్దిపడగలో గ్రామస్తులతో డీఆర్డీవో విజయలక్ష్మి


కలెక్టరేట్‌లో సాంస్కృతిక ప్రదర్శన..


నిర్మల్‌చైన్‌గేట్: క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి


ఖానాపూర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు


పెంబి: మండలపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారి రత్నాకర్‌రావు


దిలావర్‌పూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో..


నర్సాపూర్(జి)లో పాల్గొన్న ఎంపీపీ రేఖ, నేతలు


కుంటాలలో జెండా వందనం..


భైంసా పట్టణ పోలీస్‌స్టేషన్‌లో...


దస్తురాబాద్‌లో..


నిర్మల్‌చైన్‌గేట్: మాట్లాడుతున్న శ్రీహరిరావు

తెలంగాణ ఏర్పాటులో సాహిత్యం పాత్ర కీలకం

నిర్మల్‌ఖిల్లా: తెలంగాణ ఏర్పాటులో సాహిత్యం పాత్ర కీలకమని పలువురు కవులు పేర్కొన్నారు. తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా, డా.అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్ లయన్స్ క్లబ్ భవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. అనంతరం కవి సమ్మేళనం, సాహిత్యం పాత్రపై చర్చాగోష్ఠి నిర్వహించారు. కార్యక్రమంలో అప్పాల కావేరి ఫౌండేషన్ చైర్మన్ చక్రధారి, తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హన్మంతు, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ కవి, ఉపాధ్యక్షులు అంబటి నారాయణ, పత్తి శివప్రసాద్, పోలీస్ భీమేశ్, మునిమడుగుల రాజారావు, నురాని తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న వేదిక సభ్యులు

దశాబ్ది వేడుకలకు వెళ్లిన ఉద్యమకారులు

భైంసాటౌన్: హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ దశాబ్ది దినోత్సవాలకు భైంసా నుంచి ఉద్యమకారుల ఫోరం నాయకులు తరలివెళ్లారు. ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన వాహనాల్లో జిల్లా ఉద్యమకారులతో కలిసి వెళ్లారు. వెళ్లిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ముష్కం రామకృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రోళ్ల రమేశ్, ఉద్యమ కవి, రచయిత పుండలిక్‌రావు పాటిల్, నాయకులు శ్రీనివాస్ రాజు, చాకేటి లక్ష్మన్న, శ్రీనివాస్ యాదవ్ (ధోని), సురేశ్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లోని రాష్ట్ర అవతరణ వేడుకలకు నిర్మల్ నుంచి తెలంగాణ ఉద్యమకారులు ఆదివారం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. పాకాల రాంచందర్, డాక్టర్ కృష్ణంరాజు, కొట్టే శేఖర్, ఆకోజి కిషన్, ఎటకారి సాయన్న, సోమేశ్ తదితరులు ఉన్నారు.


హైదరాబాద్ వెళ్తున్న ఉద్యమకారులు

అడెల్లిలో భక్తుల సందడి

సారంగాపూర్: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శ్రీఅడెల్లి మహాపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వరంగల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతోపాటు మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. సారంగాపూర్ ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ ఔట్‌పోస్టు, ఆలయ పరిసరాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

నంది అవార్డు గ్రహీతకు సన్మానం

ఖానాపూర్: నంది అవార్డు అందుకున్న బెస్ట్ షార్ట్ ఫిలిం లేడి డైరెక్టర్ చిత్తూరు మేరిమాతను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. నిర్మల్ పట్టణానికి చెందిన మేరిమాత ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో సెక్యూరిటీగా విధులు నిర్వర్తిస్తున్నారు. నాలుగేళ్లుగా సందేశాత్మక లఘుచిత్రాల్లో నటిస్తూ గుర్తింపు పొందడంతో గత నెల 29న హైదరాబాద్ బీర్లా మ్యూజియంలో మెగా ఎంటర్‌ప్రైజెస్ సంస్థ వారు ఆమెకు నంది అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి సయ్యద్ అజాం అలీ, సిబ్బంది మైలారపు భూమేశ్, పంజాల రాజేశ్వర్, రవీందర్‌రెడ్డి, రాజేందర్, జమీర్, గంగాధర్, సాయి, సత్యవతి, ఫహీం, తదితరులున్నారు.

ఉచితవైద్య శిబిరం

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో భైంసా ఆరుష్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా 80 మంది నవజాత శిశువులు, చిన్నారులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. పిల్లల వైద్యుడు నరేశ్ బందెల, కార్యదర్శి యోగేష్, డాక్టర్ మారుతి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

గజ్జలమ్మదేవికి పూజలు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. గురుస్వామి జక్కని గజేందర్, అర్చకుడు నగేశ్ ఆధ్వర్యంలో గజ్జ లమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, పల్లకిసేవ చేశారు. ముంబై, నాందేడ్, భోకర్, ధర్మాబాద్, ఇస్లాపూర్, హిమాయత్‌నగర్ ప్రాంతాల భక్తులు వచ్చి పూజలు నిర్వహించారు. తలనీలాలు, తులాభారం వేయించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.


పూజలు చేస్తున్న భక్తులు

ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు

సోన్: మండలంలోని న్యూవెల్మల్‌లో మూడు రోజులపాటు సాగిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు వీడీసీ చైర్మన్ రోడ్డ రాజేశ్వర్, కోశాధికారి గజ్జల గంగాధర్ తెలిపారు. చివరిరోజైన ఆదివారం స్వామివారి కల్యాణం, యజ్ఞం, కుంకుమార్చనలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాలధారణ స్వాములు, వీడీసీ సభ్యులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


కుంకుమార్చనలో మహిళలు

త్వరగా పనులు పూర్తి చేయాలి

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేయాలని ఎంఈవో ముత్యం పేర్కొన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో ఎంఏ రహీం, పీఆర్ డీఈ సురేశ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

'త్యాగాల ఫలితమే రాష్ట్రం'

భైంసాటౌన్: అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ సిద్ధించిందని బీజేపీ రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు భోస్లే మోహన్‌రావ్ పటేల్ అన్నా రు. ఆదివారం పట్టణంలోని దారాబ్జి ఫ్యాక్టరీలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

పరామర్శ

కుంటాల: మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పీఏ నాశం శ్రీనివాస్, మదన్‌మోహన్ తల్లి భోజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాదారు. ఆదివారం బాధిత కుటుంబసభ్యులను నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణగౌడ్, నాయకులు అర్జుమంద్ అలీ, నాందేడపు చిన్ను తదితరులు పరామర్శించారు.